# పెరుగుదల - వికాసం

1. **వ్యక్తి పరిణితి చెందడానికి అతనిలో ఏర్పడే ప్రగతి శీలక మార్పును ఏమంటారు.**

ఎ) అభ్యాసం బి) వికాసం సి) పెరుగుదల డి) పరిపక్వత

2. **ఏది లేనప్పుడు పరిపక్వత జరుగదు**

ఎ) పెరుగుదల బి) అభ్యసం సి) ప్రేరణ డి) వికాసం

3. **అసాధారణ పరిస్థితులలో రెండు అండాలు విడుదల అయినపుడు, భిన్న శుక్ర కణాలతో సంయోగం చెందితే వాటిని ఏమంటారు.**

ఎ) అసమరూప కవలలు బి) సమరూప కవలలు
సి) త్రికవలలు డి) ఏదీకాదు

4. **జీవితానికి పునాది దశ**

ఎ) బాల్యదశ బి) శైశవ దశ సి) యవ్వన దశ డి) వయోజన దశ

5. **పిల్లలు అకస్మాత్తుగా మార్పు చెందినట్లు కనిపించే దశ**

ఎ) ఉత్తర బాల్యదశ బి) పూర్వ బాల్యదశ
సి) యవ్వనారంభ దశ డి) కౌమార దశ

6. **పిల్లల్లో భయం కంటే ఎక్కువగా కనిపించేఉద్వేగం**

ఎ) ఆనందం బి) కోపం సి) అసూయ డి) ప్రేమ

7. **విజ్ఞాన తృష్ణ ఈ దశలో కనిపిస్తుంది**

ఎ) శైశవం బి) పూర్వ బాల్యం సి) ఉత్తర బాల్యం డి) యవ్వనారంభ దశ

8. **ఒక వ్యక్తి తన గురించి, తన చుట్టూ ఉన్న పరిసరాల గురించి అవగాహన ఏర్పరచుకోవడాన్ని ఏమంటారు.**

ఎ) మూర్త భావన బి) అమూర్త భావన సి) ఆత్మ భావన డి) సంయోజక భావన

9. **వ్యక్తి భావ ప్రకటనకు ఏవి ప్రాతిపదికలు అవుతాయి**

ఎ) సంకేతాలు బి) ప్రతీకాలు సి) భావనలు డి) ఆలోచనలు

10. **అసూయ వల్ల ఏర్పడే ఒక మంచి లక్షణం**

ఎ) ఉత్సాహం బి) సహకారం సి) ఆనందం డి) పోటీతత్వం

11. **స్కిమటా అనగా**

ఎ) బొమ్మలతో ఆట బి) స్మృతి చిహ్నాలు
సి) సంజ్ఞానాత్మక నిర్మితులు డి) బొమ్మరిల్లు కట్టుకొనుట

12. ప్రాణం లేని వాటికి, ప్రాణం అపాదించే దశ

ఎ) మూర్త ప్రబాలక దశ　　బి) అమూర్త ప్రబాలక దశ

సి) నియత ప్రబాలక దశ　　డి) పూర్వ ప్రబాలక దశ

13. ఉపాధ్యాయుడు మొదట అంకెలు నేర్పిన తర్వాత సంఖ్యలు నేర్పాడు ఉపాధ్యాయుడు ఏ వికాస నియమాన్ని అనుసరించాడు.

ఎ) వికాసం అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది　　బి) వికాసం సంకుచితమైనది

సి) వికాసం క్రమానుగతమైంది　　డి) ఏదీ కాదు

14. "The Jukes" గ్రంథ రచయిత?

ఎ) గోర్డాన్　　బి) కాల్లాక్　　సి) గోడార్డ్　　డి) డగ్‌డెల్

15. "Child is the father of the man" అన్నది?

ఎ) హార్లక్　　బి) ఉడ్‌వర్త్　　సి) స్టాన్లీహాల్　　డి) షేక్స్పియర్

16. చలనాత్మక రంగ అభివృద్ధిలో ప్రగతి ఏ దశలో కనిపిస్తుంది?

ఎ) కౌమారం　　బి) బాల్యం　　సి) వయోజన　　డి) శైశవ

17. నాయకారాధన భావన ఏ దశలో ఉంటుంది

ఎ) కౌమారం　　బి) బాల్యం　　సి) శైశవం　　డి) వయోజన

18. క్రీడల ద్వారా విద్య అనే అంశానికి ఏ దశలో అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

ఎ) ఉత్తర బాల్యదశ　　బి) పూర్వ బాల్యదశ

సి) పూర్వ కౌమారదశ　　డి) శైశవ దశ

19. వ్యక్తి మనుగడకు వికాసానికి కావలసిన లేదా ఉపయోగకరమైన పరిస్థితే అవసరం అన్నది

ఎ) నార్మన్ మియర్　　బి) గెస్సెల్　　సి) గెస్టాల్ట్　　డి) పియాజీ

20. మానసిక అవసరాలకు మరో పేరు?

ఎ) ప్రాథమిక అవసరాలు　　బి) గౌణ అవసరాలు

సి) ద్వితీయ శ్రేణి　　డి) బి, సి

21. వ్యకి పట్ల, వస్తువు పట్ల ప్రతిస్పందించే ప్రత్యేక ప్రవృత్తి లేదా సంసిద్ధతే వైఖరి అన్నది

ఎ) కార్న్ అసర్　　బి) సుజి　　సి) అనస్థాషి　　డి) కట్జ్

22. వైఖరులను కొలిచే మాపనం కానిది

ఎ) థర్‌స్టన్ వైఖరి మాపని　　బి) మిన్నెసోట వైఖరి మాపని

సి) బోగార్డస్ సోషల్ డిస్టాప్స్ కొలబద్ద　　డి) గట్‌యన్ కొలబద్ద

23. ''యూథ జీవనం'' అనగా

ఎ) ఒంటరిగా జీవించాలనే కోరిక　　బి) దయతో చంపడం

సి) తన చుట్టూ ఉన్న వ్యక్తులతో కలిసి జీవించాలనే కోరిక　　డి) పైవన్నీ

24. నవజాతి శిశువులో మొదట కనిపించేది

ఎ) ఏడుపు బి) ఉత్తేజం సి) ఉద్వేగం డి) వాత్సల్యం

25. ఒకే తల్లిదండ్రులకు జన్మించిన పిల్లలలో వ్యత్యాసాలుండడం

ఎ) తిరోగమన సూత్రం బి) ప్రతిగమన సూత్రం

సి) వైవిద్య సూత్రం డి) సారూప్య సూత్రం

26. వ్యక్తి పై పనిచేసే బయటి కారకాలన్నింటి సముదాయమే పరిసరం అన్నది

ఎ) మెండల్ బి) ఉడ్‌వర్ సి) రూసో డి) గాల్టన్

27. జ్ఞానేంద్రియ వికాసం ఏ దశలో అధికంగా ఉంటుంది.

ఎ) పూర్వ బాల్యదశ బి) ఉత్తర బాల్యదశ

సి) శైశవ దశ డి) నవజాత శిశువు దశ

28. భూత, భవిష్యత్, వర్తమానాల మధ్య వ్యత్యాసాలను గుర్తించే దశ

ఎ) శైశవ దశ బి) బాల్యదశ సి) పూర్వ కౌమారదశ డి) ఉత్తర కౌమారదశ

29. పదిలపరుచుకునే భావన, విశ్లేషణా శక్తి ఏ దశలో అభివృద్ధి చెందుతాయి.

ఎ) మూర్త ప్రచాలక దశ బి) అమూర్త ప్రచాలక దశ

సి) నియత ప్రచాలక దశ డి) పూర్వ ప్రచాలక దశ

30. ప్రపంచంలోని ఒక వస్తువును, చిహ్నాన్ని, అంశాన్ని అనుకూల (లేదా) ప్రతికూల రీతిలో మూల్యాంకనం చేసే వ్యక్తి మానసిక ధోరణియే వైఖరి అన్నది.

ఎ) కట్జ్ బి) సుజీ సి) అనస్తాషి డి) కార్న్ అసర్

31. వైఖరి ఎంత పటిష్టంగా ఉంది అనే విషయాన్ని నిర్ణయించేది

ఎ) వ్యాప్తి బి) తీవ్రత సి) దిశ డి) అన్నీ

32. ఏకాకిగా పెరిగిన వ్యక్తికి ఏ వికాసం సరిగా జరుగదు

ఎ) ఉద్వేగ వికాసం బి) శారీరక వికాసం సి) ప్రజ్ఞా వికాసం డి) సాంఘీక వికాసం

**జవాబులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) బి | 2) బి | 3) ఎ | 4) బి | 5) | 6) బి | 7) బి | 8) సి | 9) సి | 10) డి |
| 11) సి | 12) డి | 13) | 14) డి | 15) డి | 16) బి | 17) ఎ | 18) బి | 19) ఎ | 20) డి |
| 21) ఎ | 22) బి | 23) సి | 24) బి | 25) సి | 26) బి | 27) సి | 28) బి | 29) ఎ | 30) ఎ |
| 31) బి | 32) డి | | | | | | | | |

టెట్ – పేపర్ 1

# వైయుక్తిక భేదాలు - ప్రజ్ఞ

1. ప్రతీ తరగతిలో బోధనాంశానికి ఓ గది ఉండాలని, ఇది ప్రయోగశాలలా ఉండాలని సూచించే విద్యా ప్రణాళిక?
   ఎ) డాల్టన్ ప్రణాళిక బి) విన్నెట్రా ప్రణాళిక సి) గారీ ప్రణాళిక డి) మోరిసన్ ప్రణాళిక
2. 'చేతి రుమాలుపై బొమ్మలు అల్లిన వనిత లుంగీపై కూడా బొమ్మలను అల్లగలదు' అని తెలియజేసే సిద్ధాంతం?
   ఎ) ద్వికారక బి) బహుకారక సి) సమరూప డి) సామాన్యీకరణ
3. వినోద్‌కు విజ్ఞానశాస్త్రంలో 90 మార్కులు, గణితంలో 100 మార్కులు, ఆంగ్లంలో 40 మార్కులు. ఒక్కొక్క సబ్జెక్టులో ఒక్కొక్క విధంగా మార్కులు వచ్చాయి. దీనికి గల కారణం?
   ఎ) వ్యక్తి అంతర భేదాలు బి) అంతర వ్యక్తి భేదాలు సి) లింగ భేదాలు డి) ఆర్థిక పరిస్థితులు
4. అరుణ్ అనే విద్యార్థి సిగరెట్ పెట్టెలతో మంచి నమూనాలను తయారుచేసి ప్రదర్శిస్తాడు. ఇతనిలోని ప్రజ్ఞ?
   ఎ) సామాజిక ప్రజ్ఞ బి) అమూర్త ప్రజ్ఞ సి) యాంత్రిక ప్రజ్ఞ డి) పరిసరాల ప్రజ్ఞ
5. వైయక్తిక భేదాలను గుర్తించడానికి ముఖ్య కారకం?
   ఎ) వైఖరులు బి) అభిరుచి సి) ప్రజ్ఞ డి) సహజ సామర్థ్యాలు
6. పాలు తాగడానికే కాదు, టీ తాగడానికి, కాఫీ తాగడానికి, పెరుగు తయారీకి, మజ్జిగ తయారీకి అని వివిధ రకాల ఉపయోగాలు చెప్పిన పావని అనే అమ్మాయిలో మానసిక ప్రక్రియ పేరు?
   ఎ) సహజ సామర్థ్యం బి) వైఖరి సి) సమైఖ్య ఆలోచన డి) విభిన్న ఆలోచన
7. భారతదేశంలోని నిరక్షరాస్యులను పరిశీలించే ప్రజ్ఞ పరీక్ష?
   ఎ) ఆర్మీ బీటా పరీక్ష బి) ఆర్మీ ఆల్ఫా పరీక్ష
   సి) భాటియా ప్రజ్ఞా పరీక్ష డి) ఆర్మీ జనరల్ క్లాసిఫికేషన్ పరీక్ష
8. సృజనాత్మక అంతిమ లక్ష్యం?
   ఎ) కొత్త వస్తువు బి) విభిన్న ఆలోచన సి) నిరూపణం డి) భవిష్యత్తు తెలపడం
9. మొట్టమొదట మానవశాస్త్ర ప్రయోగశాలను స్థాపించింది?
   ఎ) జేమ్స్ బి) గాల్టన్ సి) బినే డి) ఊంట్
10. సాంఘీకమితి అనేది?
    ఎ) అభిరుచి మాపని బి) వైఖరి మాపని
    సి) అలవాట్ల మాపని డి) సహజ సామర్థ్య మాపని

11. పాఠశాల సమయంలో విద్యార్థి యొక్క దైనందిన కార్యక్రమంలో పాల్గొనాలని, రాసుకొని, అనుసరిస్తూ ఉండాలని, తన లక్ష్యాలను నిర్ణయించుకోవడం ఏ రకమైన ఆలోచన?

ఎ) మూర్త ఆలోచన బి) ఊహాలోచన సి) విభిన్న ఆలోచన డి) తార్కిక ఆలోచన

12. సాంఘీక సంస్థలకు పునాదిరాళ్లు వంటివి ఏవి?

ఎ) వైఖరులు బి) అభిరుచులు సి) ప్రజ్ఞ డి) సహజ సామర్థ్యాలు

13. భౌతిక భేదాలనే కాక, మానసిక భేదాలను బట్టి విద్యా బోధన ఉండాలని సూచించింది ఎవరు?

ఎ) ఠాగూర్ బి) ప్లాటో సి) బినే డి) రూసో

14. మానసిక వయస్సు అనే భావనను మొదట కల్పించినవారు?

ఎ) టర్మన్ బి) బినే సి) సైమన్ డి) స్టెర్న్

15. కథానాయకుడు తను ఊహించిన అంశాలను, తగిన ఆధారాలతో సరిపోల్చుకునే దశ ఏది?

ఎ) భావోత్పత్తి బి) నిరూపణం సి) సన్నహస్థితి డి) అంతరదృష్టి

16. ప్రజాస్వామ్య విలువలను తెలుసుకున్న విద్యార్థి, ఆ దిశలోనే ప్రయాణించాలని సానుకూలంగా స్పందించాడు. ఆ విద్యార్థిలో కలిగే మార్పు?

ఎ) విలువలు బి) అభిరుచి సి) వైఖరి డి)

17. ప్రతిచర్యా కాలం, స్మృతి, సంవేదనాలపై ప్రత్యేక పరీక్షలు రూపొందించినవారు?

ఎ) కాటిల్ బి) ఆల్‌పోర్ట్ సి) గెసెల్ డి) ఎబ్బింగ్ హాస్

18. వయోజనుల కోసం ప్రథమంగా ప్రజ్ఞా పరీక్షలు తయారుచేసింది?

ఎ) భాటియా బి) వెస్లర్ సి) డేల్‌కార్నేజీ డి) గెసెల

19. విద్యార్థి మానసిక వయస్సు 12 సంవత్సరాలు. అతని శారీరక వయస్సు 10 సంవత్సరాలు అయితే అతని I.Q. ఎంత?

ఎ) 100 బి) 120 సి) 80 డి) 140

20. ప్రజ్ఞ వివేకాలను నిర్ణయించే కారకాలు ఎన్ని ఉంటాయని థారన్‌డైక్ చెప్పాడు?

ఎ) 4 బి) 3 సి) 2 డి) 1

21. సతీష్ అనే విద్యార్థి సాంఖ్యక శాస్త్రంలో మంచి మార్కులు తెచ్చుకుంటాడు. దీనితో పాటు ఆ శాస్త్రం పట్ల తీవ్ర అభిరుచికి కారణం?

ఎ) జి–కారకం బి) ఎస్–కారకం సి) జి, ఎస్ – కారకం డి) I.Q. కారకం

22. 1905లోని ప్రజ్ఞా మాపనంలోని అంశాలు?

ఎ) 56 బి) 30 సి) 90 డి) 129

23. సాంఘీక విషయాలకు ప్రవర్తించే సంసిద్ధతమే వైఖరి అన్నవారు?

ఎ) థర్‌స్టన్ బి) లెకెర్ట్ సి) గట్‌మాన్ డి) మోహరన్స్

**24. ఒక్కొక్క ప్రత్యేక అంశాన్ని పరీక్షించడానికి ఉపయోగించే పరీక్షలు**

ఎ) గేసెల్ మాపని　　బి) క్యాటిల్ శైశవ మాపని

సి) భాటియా మాపని　　డి) బ్యాటరీ పరీక్షలు

**25. ప్రజ్ఞకు నాలుగు గుణాలు ఉంటాయని తెలిపిన మనోవిజ్ఞానికులు?**

ఎ) థర్‌స్టన్　　బి) థారన్‌డైక్　　సి) స్పియర్‌మన్　　డి) బీనే

**26. గణేష్ అనే విద్యార్థి గణితంలో మంచి మార్కులు సంపాదించాడు. మిగతా సబ్జెక్టుల్లో కూడా మంచి మార్కులు సంపాదిస్తాడు అనే ప్రవచనాన్ని సమర్థించిన ప్రజ్ఞా సిద్ధాంతం?**

ఎ) ఏక కారక　　బి) ద్వికారక　　సి) బహుకారక　　డి) సమూహిక కారక

**27. GATBలో ఉప పరీక్షల సంఖ్య?**

ఎ) 10　　బి) 12　　సి) 14　　డి) 16

**28. ప్రజ్ఞా పరీక్షలో మొదటి మెట్టు?**

ఎ) అంశాల సప్రమానత తెలుసుకోవడం　　బి) అంశాలను ఎన్నుకోవడం

సి) అంశాలను కష్టతరం బట్టి పేర్చడం　　డి) జ్ఞానం

**29. ప్రజ్ఞ 21 సంవత్సరాల వరకు ఆగిపోతుందని సూచించినవారు?**

ఎ) బినే　　బి) హార్లాక్　　సి) స్టెర్న్　　డి) టర్మన్

**30. థారన్‌డైక్ రూపొందించిన CAVD మాపనిలో 'C' అంటే?**

ఎ) పదజాలం　　బి) నిర్దేశాలు　　సి) గణిత వివేచన　　డి) వాక్యపూరణం

**31. యాంత్రిక ఆలోచన ప్రక్రియ?**

ఎ) విభిన్న ఆలోచన　　బి) సమైక్య ఆలోచన　　సి) సహజ సామర్థ్యం　　డి) వైఖరి

**జవాబులు**

1) ఎ 2) సి 3) ఎ 4) సి 5) సి 6) డి 7) సి 8) ఎ 9) బి 10) బి 11) బి 12) ఎ 13) డి 14) బి 15) బి 16) సి 17) ఎ 18) బి 19) బి 20) ఎ 21) బి 22) డి 23) డి 24) డి 25) బి 26) ఎ 27) బి 28) బి 29) బి 30) డి 31) బి

# స్మృతి – విస్మృతి

1. **''గతంలో నేర్చుకున్న దాన్ని పునఃస్మరణ చేసుకొనే సామర్థ్యాన్ని కోల్పోవటమే'' విస్మృతి అన్నది.**
ఎ) నార్మన్ .ఎన్. మన్ బి) భాటియా సి) ఎబ్బింగ్ . హౌస్ డి) ఎవరూ కారు

2. **టాచిస్టోస్కోప్ అనేది**
ఎ) ప్రయోగశాలలో నిరక్ష్యరాస్యుల జ్ఞాపకశక్తిని కొలిచే పరికరం
బి) ప్రయోగశాలలో అక్షరాల స్మృతి విస్మృతిని కొలిచే పరికరం
సి) అభిరుచి శోధికలలో ముఖ్యమైనది
డి) మూర్తిమత్వాన్ని నిర్ధారించే మాపని

3. **జంతువులలో, నిరక్షరాస్యులలో ధారణను కనుక్కోవడానికి ఉపయోగించే పద్ధతి**
ఎ) అశాబ్దిక పునఃస్మరణ బి) శాబ్దిక పునఃస్మరణ
సి) శ్రేణిక పునఃస్మరణ డి) అన్ని

4. **పొదుపు గణన సూత్రం**
ఎ) పునరభ్యసన ప్రయత్నాలు – అసలు ప్రయత్నాలు/మొత్తం × 100
బి) పునరభ్యసన ప్రయత్నాలు – అసలు ప్రయత్నాలు/100 × మొత్తం
సి) అసలు ప్రయత్నాలు – పునరభ్యసన ప్రయత్నాలు/అసలు ప్రయత్నాలు × 100
డి) ఏదీకాదు

5. **విలంచిత ప్రతిచర్య పరీక్షించడానికి ఉపయోగపడే పరికరం**
ఎ) బార్ట్‌లెట్ విలంబిత పరికరం బి) హంటర్ విలంబిత పరికరం
సి) టాచిటో స్కోప్ డి) ఏదీకాదు

6. **డెజావు అనగా**
ఎ) పూర్వ జన్మలోని విషయాలు గుర్తుకు రావడం
బి) జరగబోయే విషయాలు ముందుగానే కలలోకి రావడం సి) మానసిక వ్యాది
డి) ప్రస్తుతం చూస్తున్నది ఇంతకుముందే చూసినట్లు అనిపించడం

7. **విస్మృతి విషయంలో మనిషి మెదడును దీనితో పోల్చవచ్చు**
ఎ) రేడియో బి) టీ.వి సి) టేప్‌రికార్డర్ డి) కెమేరా

8. **చిన్ననాటి స్నేహితున్ని చూడగానే బాల్యంలోని సంఘటనలు గుర్తుకు రావడం**
ఎ) తక్షణ స్మృతి బి) యాదృచ్ఛిక సి) నిష్క్రియాత్మిక స్మృతి డి) రెడిస్టిగ్రేటివ్ స్మృతి

9. ఒక విద్యార్థి 40 సార్లు ప్రయత్నించి నేర్చుకున్న విషయాన్ని తర్వాత కొంతకాలానికి 30యత్నాలలోనే నేర్చుకుంటే అతని పొదుపు గణన

ఎ) 25%　　బి) 50%　　సి) 75%　　డి) 60%

10. బాగా తెలిసిన విషయం గుర్తుకు వచ్చినట్లనిపిస్తూ రాకపోవడాన్ని ఏమంటారు

ఎ) POT　　బి) TOT　　సి) TAT　　డి) TPT

11. కింది వాటిలో సరైనది

ఎ) విస్మృతి తక్కువ స్థాయి నుంచి క్రమంగా హెచ్చుస్థాయికి పెరగడం

బి) ఒక రోజులో 66% విస్మృతి కలుగును

సి) విస్మృతి తొలుత ఎక్కువగా ఉండి రానురాను తగ్గను

డి) ఏదీకాదు

12. ఒక రంగంలో నేర్చుకున్న విషయం వేరొక రంగంలో తేలికగా నేర్చుకొనేందుకు ఉపయోగపడితే, అది ఏ రకమైన అభ్యసనా బదలాయింపు

ఎ) ప్రతికూల బదలాయింపు　　బి) శూన్య బదలాయింపు

సి) అనుకూల బదలాయింపు　　డి) ఏకపార్శ్వ బదలాయింపు

13. ఒక స్థితిలో జరిగిన అభ్యసనం పూర్తిగా కాని, పాక్షికంగా గాని ఇతర పిరిస్థితులకు అనుప్రయుక్తం కావడాన్ని ''అభ్యసన బదలాయింపు'' అంటారు అని అన్నది

ఎ) ఇ.ఎల్.థారన్‌డైక్　　బి) గారెట్　　సి) బి.ఎఫ్. స్కిన్నర్　　డి) పావ్‌లోవ్

14. ఒక కృత్యంలోని నైపుణ్యాలు మరో కృత్య అభ్యసనకు అవరోధమైతే

ఎ) అనుకూల బదలాయింపు　　బి) ప్రతికూల బదలాయింపు

సి) శూన్య బదలాయింపు　　డి) ఏకపార్శ్వ బదలాయింపు

15. ఒక కృత్యంలోని నైపుణ్యం మరొక కృత్యం అభ్యసనంను సులభపరచటంగాని, ఆటంక పరచటం గాని చేయకపోతే అది

ఎ) అనుకూల బదలాయింపు　　బి) ప్రతికూల బదలాయింపు

సి) శూన్య బదలాయింపు　　డి) ఏకపార్శ్వ బదలాయింపు

16. శరీరంలో ఒకవైపు పొందిన నైపుణ్యం అదే వైపు వేరొకచోట ఉపయోగపడటం ఏ బందలాయింపు

ఎ) అనుకూల　　బి) ప్రతికూల　　సి) ఏకపార్శ్వ　　డి) ద్విపార్శ్వ

17. స్మృతి పై పరిశోధనలు చేసిన వారు

ఎ) ఎబ్బింగ్ హౌస్　　బి) థారన్ డైక్　　సి) జె.విలియమ్స్　　డి) అందరూ

18. స్మృతికారకాలు?

ఎ) పునఃస్మరణ　　బి) ధారణ　　సి) గుర్తింపు　　డి) అన్నీ

19. పునఃస్మరణకు సన్నిహితత్వం

ఎ) అవసరం బి) అనవసరం సి) సందర్భాన్ని బట్టి మారును డి) ఏదికాదు

20. ''బడి అనగానే ఉపాధ్యాయులు, తరగతి గది, తోటి విధ్యార్థులు జ్ఞప్తికి రావడం'' ఇది ఏ రకమైన స్మృతి?

ఎ) సంసర్గ స్మృతి బి) నిష్క్రియాత్మక స్మృతి

సి) క్రియాత్మక స్మృతి డి) మానసిక స్మృతి

21. ఎర్ర గులాబిని చూస్తే నెహ్రూ గుర్తుకు రావడం?

ఎ) మానసిక స్మృతి బి) సూక్ష్మీకృత సంకేతాల స్మృతి సి) యాంత్రిక స్మృతి డి) ఏదికాదు

22. సిగార్‌ను చూస్తే చర్చిల్ గుర్తుకు రావడం

ఎ) సూక్ష్మీకృత సంకేతాల స్మృతి బి) యాదృచ్ఛిక స్మృతి

సి) శాశ్వత స్మృతి డి) యాంత్రిక స్మృతి

23. వ్యక్తి విరామ సమయంలో హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు గత స్మృతులు ఎలాంటి ప్రయత్నం చేయకనే మనస్సుకు వస్తాయి ఇది?

ఎ) స్వచ్ఛంద పునఃస్మరణ బి) ప్రయత్న పూర్వక పునఃస్మరణ

సి) అప్రయోజక పునఃస్మరణ డి) ఏదికాదు

24. స్మృతి చిహ్నాలు తయారగుటకు – సూత్రం ముఖ్యం

ఎ) సంపర్క సూత్రం బి) పోలిక సూత్రం సి) వ్యత్యాస నియమం డి) సంవర్గ సూత్రం

25. అభ్యసనలో పొదుపునకు ఈ పద్ధతి తోడ్పడుతోంది?

ఎ) పునఃస్మరణ బి) గుర్తింపు పద్ధతి సి) పునరభ్యసన పద్ధతి డి) అన్నీ

26. కొత్తగా అభ్యసించిన విషయాలు గతంలో అభ్యసించిన వాటిని అడ్డుకున్న అది?

ఎ) పురోగమన అవరోధం బి) తిరోగమన అవరోధం

సి) పురోగమ తిరోగమ అవరోధం డి) తిరోగమ పురోగమ అవరోధం

27. ''సమస్య పరిష్కారానికి వ్యక్తిలో అంతర్గతంగా జరిగే మానసిక ప్రవర్తనే'' ఆలోచన అన్నది?

ఎ) మొహిసిన్ బి) రాస్ సి) ఉడ్‌వర్త్ డి) వాట్సన్

28. స్మృతి వెనువెంటనే ఉండేది?

ఎ) ధారణ బి) పునఃస్మరణ సి) విస్మృతి డి) గుర్తింపు

29. ఎకో బాబల్ స్టేజ్ అనగా?

ఎ) అర్థవంతమైన మాటల స్థాయి

బి) ఇంగితాల స్థాయి

సి) అర్థరహితమైన ముద్దు మాటల స్థాయి (తడబడు మాటల స్థాయి)

డి) అర్థవంతమైన మాటల స్థాయి

30. ఎబ్బింగ్ హౌస్ రాసిన గ్రంథం

ఎ) ఆన్ లెర్నింగ్ బి) ఆన్ ఫర్‌గెట్టింగ్ సి) ఆన్ మెమరీ డి) అన్ని

**జవాబులు**

1) ఎ 2) బి 3) ఎ 4) సి 5) బి 6) డి 7) సి 8) సి 9) ఎ 10) బి11) బి12) సి13) బి14) బి 15) సి16) సి17) ఎ18) డి19) బి20) ఎ21) బి22) ఎ23) ఎ24) డి25) సి26)ఎ 27) ఎ28) సి 29) సి 30) సి

# మార్గదర్శకత్వము – మంత్రణం

1. **మార్గ దర్శకత్వ ప్రధాన లక్ష్యం**

ఎ) వ్యక్తుల మీద ఉన్న గతి శీల సంబంధం

బి) వ్యక్తికి ఆత్మ సిద్ధి కల్గుతుంది

సి) తనకు సమాజానికి మధ్య మంచి సంబంధాలు పెంపొందించుకోవడం

డి)వ్యక్తుల మీద ఉన్న గతి శీల సంబంధం, వ్యక్తికి ఆత్మ సిద్ధి కల్గుతుంది

2. **మంత్రణం అనేది**

ఎ) మార్గదర్శకత్వంలో ఒక సలహా ప్రక్రియ

బి) మార్గదర్శకత్వంతో సంబంధంలేదు

సి) మార్గదర్శకత్వంలో భాగం కాదు

డి) పైవన్నీ

3. **విలియంసన్, డార్లీలు ప్రతిపాదించిన మంత్రణం?**

ఎ) అనిర్దేశిత బి) నిర్దేశిత సి) దార్శనిక డి) మిశ్రమ

4. **ఎఫ్.సి.థార్న్ ప్రతిపాదించిన మంత్రణం**

ఎ) దార్శనిక బి) మిశ్రమ సి) శ్రేష్ఠిగ్రహణ డి) పైవన్నీ

5. **వారి వయోస్థాయికి ఉండవలసిన ప్రతిభకంటే తక్కువ ప్రతిభ ఉన్న వారిని వెనుకబడిన విద్యార్థి అని పేర్కొన్నది?**

ఎ) బర్ట్ బి) బర్టన్ హాల్ సి) స్కాసెల్ డి) ఎ, బి

6. **బింట్లీ ప్రకారం ప్రతిభావంతులు**

**ఎ) అసాధారణ మేధాశక్తి కలిగినవారు**

**బి) అపురూపమైన అభిరుచి కలవారు**

**సి) సమాజాభివృద్ధికి తమ విశేష కౌశలాలను వినియోగించేవారు**

**డి) దృశ్య ప్రదర్శన కళల సామర్థ్యం కలవారు**

ఎ) ఎ, బి, సి బి) బి, సి, డి సి) డి, సి, ఎ డి) ఎ, బి, డి

7. **అమెరికన్ సైకాలజికల్ అసోసియేషన్ ప్రకారం ప్రతిభావంతుల లక్షణం కానిది**

ఎ) సామాన్య ప్రజ్ఞాశక్తి బి) ప్రత్యేక అభిరుచి

సి) అసాధారణ మేధాశక్తి డి) నాయకత్వ సామర్థ్యం

8. వయసులో పెద్దవారికి సమకూర్చే అభ్యసన అనుభవాలను వయసులో చిన్న వారికి సమకూర్చటం

ఎ) వేర్పాటు  బి) సమృద్ధిమత్వం  సి) ఎంపిక  డి) త్వరిత పరచడం

9. సాంప్రదాయక విద్యా విధానం కంటే వేగంగా విద్యలో అభివృద్ధి చెందించడం

ఎ) వేర్పాటు  బి) సమృద్ధిమత్వం  సి) ఎంపిక  డి) త్వరిత పరచడం

10. ప్రతిభావంతులకు సాధారణ విద్యాతరగతులలో అదనపు అభ్యసన అనుభవాలు కల్పించడం?

ఎ) వేర్పాటు  బి) సమబుద్ధిమత్వం  సి) ఎంపిక  డి) త్వరిత పరచడం

11. సాధారణ తరగతి నుంచి ప్రతిభావంతులను పూర్తిగా, పాక్షికంగా వేరుచేసి బోధించడం?

ఎ) వేర్పాటు  బి) సమృద్ధిమత్వం  సి) ఎంపిక  డి) త్వరిత పరచడం

12. సృజనాత్మక విద్యార్థి లక్షణం కానిది

ఎ) వేళపాళలేకుండా పనిచేయడం  బి) ఏకాంతాన్ని కోరుకోవడం

సి) ప్రగాఢ, సంకల్పం, పట్టుదల  డి) నాయకత్వ సామర్థ్యం

13. దార్శనిక మంత్రనంలోని విధానం కానిది?

ఎ) సూచన  బి) సలహా  సి) వ్యాఖ్యానించడం  డి) ఆజ్ఞాపించడం

14. సహాయార్థికి స్వేచ్ఛలేని మంత్రణం?

ఎ) అనిర్ధేశిత  బి) నిర్ధేశిత  సి) దార్మనిక  డి) పైవన్నీ

15. మంత్రణార్ధి తనకు తాను సహాయం చేసుకునేందుకు సహాయం చేసే మంత్రణం?

ఎ) అనిర్ధేశిత  బి) దార్మనిక  సి) నిర్ధేశిత  డి) శ్రేష్ఠగ్రహణ

16. ''సమాన శరీరక వయస్సులో గల విద్యార్థులతో పోల్చినప్పుడు విద్యాలోటును కలిగి ఉండే విద్యార్థిని వెనుకబడిన విద్యార్థి'' అని పేర్కొన్నది?

ఎ) బర్ట్  బి) బర్టన్ హాల్  సి) స్కాసెల్  డి) ఎ, బి

17. కార్ల్ రోగర్స్ ప్రతిపాదించిన మంత్రణ?

ఎ) దార్శనిక  బి) అనిర్దేశిక  సి) నినిర్దేశిక  డి) మిశ్రమ

18. అన్నింటికన్నా ఉత్తమమైన మంత్రణంగా దేనిని పేర్కొంటారు?

ఎ) అనిర్ధేశిత  బి) నిర్ధేశిత  సి) దార్మనిక  డి) పైవన్నీ

19. వ్యక్తికి ఏర్పడే సమస్యల పరిష్కారానికి మరొక వ్యకి వ్యక్తిగతంగా నిర్దేశపూర్వకంగా ఇచ్చే సహాయమే

ఎ) అనిర్ధేశిత మంత్రణం  బి) నిర్ధేశిత మంత్రణం

సి) మిశ్రమ మంత్రణం  డి) మంత్రణ పరిపృచ్ఛ

20. అనిర్దేశిక కౌన్సిలింగ్‌లో

ఎ) కౌన్సిలర్ ప్రముఖ స్థానమాక్రమిస్తాడు

బి) కౌన్సిలీ ప్రముఖస్థాన మాక్రమిస్తాడు

సి) స్వేచ్ఛగా కౌన్సిలింగ్ చేయుట డి) నిర్దిష్ట లక్ష్యం లేకుండా కౌన్సిలింగ్ చేయుట

**21. మార్గదర్శకత్వం**

ఎ) తల్లిదండ్రులు నిరక్షరాస్యులైన విద్యార్థులకు అవసరం

బి) పదవ తరగతి విద్యార్థులకు అవసరం

సి) ప్రతి విద్యార్థికి అవసరం

డి) సమస్యలున్న విద్యార్థులకు అవసరం

**22. కౌన్సెలింగ్‌లో ఉండే విషయాలు**

ఎ) కౌన్సెలీ, కౌన్సెలర్ మధ్య జరిగే ప్రతి చర్య

బి) ఒక వృత్తి సంబందమైన పరిస్థితులలో జరుగుతుంది

సి) కౌన్సెలీ ప్రవర్తనలో మార్పుకు దారి తీస్తుంది డి) పైవన్నీ

**23. వ్యక్తిని ఆత్మ నిర్దేశకుడిగా తయారుచేసేది**

ఎ) నాయకత్వం బి) మార్గదర్శకత్వం సి) కౌన్సెలింగ్ డి) కౌన్సెలీ

**24. వ్యక్తి లక్షణాంశాలను మాపనం చేయడానికి తోడ్పడేవి**

ఎ) మనోవైజ్ఞానిక పరీక్షలు బి) నిర్ధారణ మాపనాలు

సి) పరిపృచ్ఛ డి) శోధకలు

**25. పరిపృచ్ఛ సక్రమంగా జరగటానికి దేనిని నెలకొల్పాలి**

ఎ) సామ్యరస్య పూరిత వాతావరణం బి) అనుకూలమైన వాతావరణం

సి) రద్దీగా ఉండే ప్రదేశం డి) సమస్యపూరిత వాతావరనం

**26. మంత్రణార్థి, మూర్తిమత్వం, లక్షణాలు ఉద్వేగాలను తెలుసుకునేందుకు పని చేసేది.**

ఎ) పరిపృచ్ఛ బి) మనోవైజ్ఞానికి పరీక్షలు సి) నిర్ధారణ మాపనాలు డి) పైవన్నీ

**27. మానసిక మాంద్యత అనునది ఒక**

ఎ) పరిస్థితి బి) అనుసరణ సి) వ్యాధి డి) మానసిక రుగ్మత

**28. S.S.C పాసైన విద్యార్థి ఉపాధ్యాయుని దగ్గరకు వచ్చి ఇంటర్మీడియట్‌లో ఏ కోర్సు ఎన్నుకోవాలని అడిగినపుడు సైకాలజీ తెలిసిన ఉపాధ్యాయునిగా నీవు అందించే మార్గదర్శకత్వం**

ఎ) వ్యక్తిగత బి) ఔద్యోగిక సి) సహాభాగీ డి) విద్యామార్గదర్శకత్వం

**29. ఉపాధ్యాయుడు విధి నిర్వహణలో వచ్చే సమస్యలు పరిష్కరించుకోవడానికి అవసరమైన మార్గదర్శకత్వం**

ఎ) వ్యక్తిగత బి) విద్యా సి) ఔద్యోగిక డి) ఔస్వామ్య

**30. కింది వాటిలో మార్గదర్శకత్వ ఉద్దేశం కానిది**

ఎ) సమాచారం అందించడం బి) అనుభవాన్ని పంచడం

సి) ఆదేశాలివ్వడం డి) సూచనలివ్వడం

**జవాబులు**

1) డి 2) ఎ 3) సి 4) డి 5) బి 6) ఎ 7) సి 8) డి 9) డి 10) బి11) ఎ12) డి13) డి14) బి 15) ఎ16) సి17) బి18) సి19) బి20) సి21) సి22) డి23) బి24) బి25) ఎ 26)డి27) డి28) డి 29) సి30) సి

# మనో విజ్ఞాన శాస్త్ర స్వభావం - పద్ధతులు

1. **మనో విజ్ఞాన శాస్త్రం ప్రారంభంలో దేనిని అధ్యయనం చేసింది.**
   ఎ) వ్యక్తి అధ్యయనం  బి) ఆత్మ అధ్యయనం
   సి) సమాజం అధ్యయనం  డి) పై వన్నీ
2. **అంతఃపరీక్ష పద్ధతిని ప్రవేశపెట్టిన వారు**
   ఎ) ఊంట్  బి) విలియం జేమ్స్  సి) అగస్టీన్  డి) ఫ్రోబెల్
3. **స్వతంత్ర చరాలు ఎల్లప్పుడు ఎవరి ఆధీనంలో ఉంటాయి.**
   ఎ) ప్రయోజ్యుడు  బి) ప్రయోక్త  సి) ఎ, బి  డి) ఎవరి ఆధీనంలో ఉండవు
4. **నిర్దిష్ట నాడీ శక్తుల సిద్ధాంతాన్ని ప్రతి పాదించిన వారు**
   ఎ) జాన్ డ్యూయి  బి) జోహాన్స్ ముల్లర్  సి) గాల్టన్  డి) అరిస్టాటిల్
5. **మానవ శాస్త్ర ప్రయోగశాలను ప్రయోగించినది.**
   ఎ) స్టాన్లీహాల్  బి) గాల్టన్  సి) స్కిన్నర్  డి) ఊంట్
6. **క్రీడా విధానాన్ని ప్రవేశ పెట్టిన వారు**
   ఎ) జాన్ డ్యూయి  బి) ఫ్రాబెల్  సి) రూసో  డి) పెస్టాలజీ
7. **అనువంశికతకు, ప్రజ్ఞకు గల సంబంధాలపై అనేక ప్రయోగాలు చేసినవారు.**
   ఎ) ఊంట్  బి) డార్విన్  సి) గాల్టన్  డి) మెండల్
8. **శిశు అధ్యయన పద్ధతులను రూపొందించిన వారు**
   ఎ) గాల్టన్  బి) స్టాన్లీహాల్  సి) ఫ్రాబెల్  డి) మాంటిస్సోరి
9. **మనోరోగ విధానం అని దేనిని పిలుస్తారు.**
   ఎ) ఆరోగ్య మనో విజ్ఞానం  బి) యోగా మనో విజ్ఞానం
   సి) చికిత్సా మనో విజ్ఞానం  డి) మనో మెతి శాస్త్రం
10. **పరిశీలించే వ్యక్తి, పరిశీలింపబడే వ్యక్తి ఒక్కరే అని తెలిపే పద్ధతి**
   ఎ) వ్యక్తి చరిత్ర పద్ధతి  బి) అంతః పరీక్ష పద్ధతి
   సి) పరిశీలన పద్ధతి  డి) ప్రయోగ పద్ధతి
11. **చిన్న పిల్లలను, అసాధారణ వ్యక్తులను, జంతువులను అధ్యయనం చేయడానికి అనుకూలంగా ఉండే పద్ధతి**
   ఎ) వ్యక్తి చరిత్ర పద్ధతి  బి) అంతః పరీక్ష పద్ధతి
   సి) పరిశీలన పద్ధతి  డి) ప్రయోగ పద్ధతి

**12. పిల్లలు డాక్టర్ వద్ద ఉన్న ఇంజక్షన్ చూడగానే ఏడుస్తారు. ఇందులో ఉద్దీపన**

ఎ) డాక్టర్ బి) ఏడ్వడం సి) ఇంజక్షన్ డి) హాస్పిటల్

**13. ఫ్రాబెల్ విద్యలో ప్రాధాన్యత ఇచ్చిన అంశం**

ఎ) బోధనా సోపానాలు బి) క్రీడల ద్వార విద్య

సి) శిశు అధ్యయన పద్ధతులు డి) బోధనా సోపానాలు

**14. పరిశీలన ద్వారా అభ్యసించవచ్చని ప్రతిపాదించిన మనో విజ్ఞాన శాస్త్రజ్ఞుడు**

ఎ) స్కిన్నర్ బి) థారన్‌డైక్ సి) బండురా డి) బ్రూనర్

**15. డెమెక్రసీ అండ్ ఎడ్యుకేషన్ గ్రంథ కర్త**

ఎ) హెర్బర్ట్ బి) జాన్ డ్యుయి సి) స్టాన్లీహాల్ డి) రూసో

**16. ''ప్లే, వే,'' అను పదాన్ని రూపొందించిన వ్యక్తి**

ఎ) రూసో బి) ఫ్రాబెల్ సి) సోక్రటీస్ డి) హెర్బర్ట్

**17. ప్రయోగాత్మక పద్ధతిలో చివరి సోపానం**

ఎ) ఫలితాలను గణన చేయడం బి) సేకరించిన దత్తాంశాల గణన

సి) సామాన్యీకరణ చేయడం డి) ప్రాక్కల్పలను పరీక్షించడం

**18. ఉడ్ వర్త్ ప్రకారం మనో విజ్ఞానం మొదట కోల్పోయినది**

ఎ) చేతనత్వం బి) ఆత్మ సి) మనస్సు డి) ప్రవర్తన

**19. టాబ్యులరసా అంటే**

ఎ) చిన్న పిల్లలు బి) నల్లబల్ల సి) మనసు డి) ఏమి రాయని నల్లబల్ల

**20. ఎవరి సిద్ధాంతాలు విద్య మనో విజ్ఞాన శాస్త్రంలో వైయక్తక భేదాలు, సహజ సామార్థ్యాలు పైన ప్రయోగాలకు దారి తీసాయి.**

ఎ) ఫ్రాబెల్ బి) పెస్టాలజీ సి) థారన్‌డైక్ డి) అరిస్టాటిల్

**21. విద్యార్థులను ఏ విధంగా ప్రేరేపించాలి, కాంక్షస్థాయి మొదలైన వాటి గురించి సైకాలజీ పరిధిలోని ఏ అంశం పరిశీలిస్తుంది.**

ఎ) సాంఘీకీ కరణ బి) ఉపాధ్యాయుని పాత్రలు సి) విద్యాసాధన డి) అభ్యసన ప్రక్రియ

**22. పాతశాలలకు హాజరు కాకపోవడం, పాఠ్యాంశ అధ్యయనంలో వెనుకబడటం. అమితంగా సిగ్గుపడటం, వ్యాకులత కలిగి ఉండటం మొదలగు ప్రవర్తనా సమస్యలున్న విద్యార్థులను ఏ పద్దతి ద్వార అధ్యయనం చేయాలి.**

ఎ) సర్వే పద్ధతి బి) ప్రయోగ పద్ధతి సి) కేస్ స్టడీ పద్ధతి డి) పరిశీలనా పద్ధతి

**23. చరం అనగా**

ఎ) మార్పు చెందనివి బి) మార్పు చెందేది

సి) స్థిరంగా ఉండేది డి) జడత్వం కలది

24. రిపబ్లిక్ గ్రంథ రచయిత

ఎ) అరిస్టాటిల్ బి) రూసో సి) ప్లేటో డి) సోక్రటీస్

25. భాగాలకన్నా మొత్తమే మిన్న – అన్న మనోవైజ్ఞానికులు

ఎ) ప్రవర్తనా వాదులు బి) మనో విశ్లేషణ వాదులు

సి) ఉద్దీపన –ప్రతిస్పందన వాదులు డి) గెస్టాల్డ్ వాదులు

26. వస్తు నిష్ఠత పద్ధతి

ఎ) సర్వే పద్ధతి బి) పరిశీలనా పద్ధతి సి) ప్రయోగాత్మక పద్ధతి డి) పరిశీలనా పద్ధతి

27. మనో విజ్ఞాన శాస్త్రంలో తొలి పద్ధతి

ఎ) పరిశీలన బి) ప్రయోగం సి) పరిప్పృబ్ఛ డి) అంతఃపరీక్షణ

28. పావ్‌లోవ్, స్కిన్నర్, థారన్‌డైక్, కొహెలర్ ప్రయోగాలు ఈ పరిశీలనకు ఉదాహరణలు

ఎ) అసంచరిలు బి) సంచరిత సి) నియంత్రిత డి) సహజ

29. మనో విజ్ఞాన శాస్త్రంలో ప్రయోగశాలను ప్రవేశపెట్టిన వారు.

ఎ) ఊంట్ బి) థారన్‌డైక్ సి) పెస్టాలజీ డి) రూసో

30. ఉపాధ్యాయుడు స్వీయ మూల్యాంకనం ద్వారా తన బోధనను అభివృద్ధి పరచుకోవడానికి తోడ్పడే పద్ధతి

ఎ) పరిశీలన బి) ప్రయోగ సి) వ్యక్తి చరిత్ర డి) అంతఃపరీక్షణ

31. ఊంట్ తన పరిశోధన ఫలితాలను వేటికి అన్వయించాడు

ఎ) జంతువులకు బి) మనుషులకు సి) విద్యా విషయాలకు డి) విద్యార్థులకు

32. మనసు చేసే పనులను అధ్యయనం చేసేవాదం

ఎ) గెస్టాల్ట్ వాదం బి) కార్యకారణ వాదం సి) సంచలనాత్మక వాదం డి) ప్రవర్తనా వాదం

33. ఫ్రొబెల్ ఎవరి సమకాలికుడు

ఎ) పెస్టాలజీ బి) మాంటిస్సోరి సి) పావ్‌లోవ్ డి) స్కిన్నర్

**జవాబులు**

1) బి 2) సి 3) బి 4) బి 5) బి 6) సి 7) సి 8) బి 9) సి 10) బి

11) సి 12) సి 13) బి 14) సి 15) బి 16) బి 17) సి 18) సి 19) డి 20) బి

21) సి 22) సి 23) బి 24) సి 25) డి 26) సి 27) డి 28) సి 29) ఎ 30) డి

31) సి 32) బి 33) ఎ

# మూర్తిమత్వం (Personality)

1. **పర్సోనా అంటే?**

ఎ) నాటకాల్లో వేషగాడు వేసుకునే దుస్తులు బి) నాటకాల్లో వేషగాడు వేసుకునే ముసుగు

సి) నాటకాల్లో వేషగాడు వేసుకునే ఆభరణాలు డి) పైవన్నీ

2. **వక్తులను వారి చిత్త వృత్తులను బట్టి 4 రకాలుగా వర్గీకరించినవారు?**

ఎ) క్రెష్‌మర్ బి) షెల్డన్ సి) ఫ్రాయిడ్ డి) హిపోక్రెటస

3. **ఇడ్ లక్షణం?**

ఎ) మానవ మర్యాదలు దీనికి తెలియవు బి) పాశవికమైన విశృంఖల ప్రవృత్తి

సి) స్వార్థపరమై, సంఘ వ్యతిరేకమై ఉంటుంది డి) పైవన్నీ

4. **తప్పు చేసినప్పుడు నేరం చేశాను అనే భావనను వ్యక్తిలో కలిగించేది?**

ఎ) అహా బి) అధ్యహం సి) అచిత్తు డి) దమనం

5. **రాము అనే విద్యార్థి రాజును ఒక ప్రశ్నకు సమాధానం అడిగినప్పుడు రాము కోపిష్టి గుణం కలిగి ఉన్నాడు. హిపోక్రెటస్ ప్రకారం ఎలా పిలవవచ్చు?**

ఎ) శ్లేష్మ ప్రవృత్తి బి) పైత్య ప్రవృత్తి సి) ఔత్సాహికులు డి) విషణ్ణువు

6. **ఒక వ్యక్తిని డబ్బు ఉన్న గదిలో ఉంచితే, ఆ వ్యక్తి డబ్బు తీసుకోకపోతే నిజాయితీ ఉన్నట్లు, తీసుకుంటే నిజాయితే లేనట్లు అంచనా వేస్తారు. మూర్తిమత్వ అంచనా వేసే పద్ధతి?**

ఎ) వైఖరి మాపని బి) శోదన సూచిక సి) మూర్తిమత్వ శోధక డి) సన్నివేశ పరీక్ష

7. **మూర్తిమత్వాన్ని అంచనా వేయడంలో శ్రేష్ఠమైన పద్ధతి?**

ఎ) ప్రక్షేపక పరీక్షలు బి) మూర్తిమత్వ శోధికలు సి) పరిపృచ్ఛ డి) సన్నివేశ పరీక్షలు

8. **ఇడ్‌లో పుట్టే చెడు కోర్కెలకు ఈగో అదుపు చేయడానికి ప్రధాన కారణం?**

ఎ) ధైర్యం లేకపోవడం బి) అసమర్థత

సి) ఆర్థిక అసహాయత డి) సాంఘిక నియమాలు

9. **ఇంటికి వేసిన తాళాన్ని పదే పదే లాగి చూసే వారిలో సాడీ రుగ్మత ఏ రకానికి చెందినది?**

ఎ) అవసన్న ప్రతిచర్య బి) విరక్త ప్రతిచర్య

సి) అనియంత్రిత నిర్బంధ ప్రతిచర్య డి) హిస్టీరియా

10. **వాసు అనే విద్యార్థి వార్షిక పరీక్షలో పాసవ్వాలని పక్క విద్యార్థి నుంచి కాపీ కొడుతూ తప్పని తెలుసు. దీని వైఫల్యానికి కారణం?**

ఎ) ఇడ్ బి) ఈగో సి) లిబిడో డి) సూపర్ ఈగో

11. **సమాజంలో, ఆచార సంప్రాదాయాలు, మూఢ నమ్మకాలు, మతాలు, మొదలగు వాటి వెనుక ఉన్నది?**

ఎ) అంతరదృష్టి అభ్యసనం బి) యత్న–దోష అభ్యసనం
సి) కార్యసాధక నిబంధనం డి) నిబంధనం

**12. పల్లవి అనే అమ్మాయి ఒక బొమ్మను పగులగొట్టి ఆనందపడటం మూర్తిమత్వంలో సిగ్మండ్ సూత్రం?**

ఎ) వాస్తవిక సూత్రం బి) ఆదర్శాల సూత్రం సి) ఆనంద సూత్రం డి) లిబిడో సూత్రం

**13. సిరా మరకల పరీక్షలో ఉన్న కార్డుల సంఖ్య?**

ఎ) 20 బి) 31 సి) 10 డి) 30

**14. బొమ్మను చూసి కథను చెప్పవలసిన పరీక్ష?**

ఎ) థియాటిక్ పరీక్ష బి) C.A.T. సి) వాక్యపూరణ పరీక్ష డి) సంసర్గ పరీక్ష

**15. వరకట్నం తీసుకున్న వ్యక్తి వరకట్న నిర్మూలన గురించి ప్రసంగాలు చేయడం?**

ఎ) ప్రతిగమనం బి) పరిహారం సి) ప్రాయశ్చిత్తం డి) వ్యక్తీకరణం

**16. అచ్యుత్ ఆటస్థలానికి వెళ్లి ఆడుకోవాలని ఉన్నా దెబ్బలు తగిలించుకుంటాడని తల్లి వెళ్లనీయకపోవడం వల్ల అతను కుంఠనానికి గురయ్యాడు. అతనికి కుంఠనాన్ని కలిగించిన కారకం?**

ఎ) అంతర్గతమైనది బి) శారీరకమైనది సి) మానసికమైనది డి) సాంఘీకమైనది

**17. ఒక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ఆ పాఠశాల పేరు చెప్పి గౌరవాన్ని పెంచుకోవడం అనేది?**

ఎ) ప్రక్షేపణం బి) విస్తాపనం సి) స్వైరకల్పన డి) తదాత్మీకరణం

**18. ఒక వ్యక్తిలోని దయ దాక్షిణ్యం ఏ లక్షణాంశం?**

ఎ) కేంద్రా లక్షణాంశం బి) ప్రాథమిక లక్షణాంశం
సి) మాధ్యమిక లక్షణాంశం డి) సగటు లక్షణాంశం

**19. వ్యక్తి చతురుడుగా గుర్తించబడటానికి కారణం?**

ఎ) అధివృక్క గ్రంథి బి) థైరాయిడ్ గ్రంథి సి) పీయూష గ్రంథి డి) బీజ గ్రంథులు

**20. అప్పు తీర్చనివాడు తప్పించుకుని తిరగడం?**

ఎ) సానుభూతి బి) ఉపసంహరణ సి) నిరాకరణ డి) ప్రతిచర్యా నిర్మితి

**21. డీఎస్సీలో ఉద్యోగం పొందిన వ్యక్తి సంతోషంగా ఉండక ముభావంగా ఉండేవారిని?**

ఎ) అంతర్వర్తనులు బి) ఉభయ వర్తనులు సి) బహిర్వర్తనులు డి) నిరాశ వర్తనులు

**22. వ్యక్తి గురించి పూర్వం ఏర్పడ్డ అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని మాపనం చేయడం?**

ఎ) ప్రవృత్తి దోషం బి) ఔదార్య దోషం సి) పరివేశ ప్రభావం డి) విశేష ప్రభావం

**23. ఒక వ్యక్తిలో కోప, నిరాశలకు కారణం?**

ఎ) ఉపగమ – ఉపగమ బి) పరిహార – పరిహార
సి) ఉపగమ – పరిహార డి) ద్వి ఉపగమ – పరిహార

**24. రోషాక్ సిరామరక పరీక్షలో Hd సూచించే అంశం?**

ఎ) మానవ రూపం బి) మానవ భాగం సి) పెద్ద భాగం డి) ప్రకృతి ఆకారం

**25. సినిమాలో కథానాయిక అప్పటికే వివాహమైన కథానాయకున్ని ఇష్టపడితే అద్దంలో ఆమె అంతరాత్మ ఆమెను హెచ్చరించడం దేనికి సూచిక?**

ఎ) ఇడ్ – ఈగో మధ్య సంఘర్షణ బి) ఇడ్ – సూపర్ ఈగో మధ్య సంఘర్షణ

సి) ఈగో – సూపర్ ఈగో మధ్య సంఘర్షణ డి) లిబిడో – ఇడ్ మధ్య ఘర్షణ

**26. మనోసాంఘీక వికాస సిద్ధాంతంలో – సన్నిహిత్వం – ఏకాంతం అనే మనోసాంఘీక క్లిష్టపరిస్థితులు గల వికాస దశ?**

ఎ) ఉత్తర శైశవం బి) పాఠశాల దశ సి) కౌమార దశ డి) పూర్వ వయోజన దశ

**27. భార్యా బాధితుడైన వ్యక్తి తన బాధను వ్యక్తపరచడం?**

ఎ) సానుభూతి బి) ప్రక్షేపణం సి) వ్యక్తీకరణ డి) విస్థాపనం

**28. తరగతిలో ఉపాధ్యాయుడు విద్యార్థుల ప్రతినిధిని నియమించడంలో ఉపయోగపడేది?**

ఎ) ప్రజ్ఞా పరీక్ష బి) శారీరక పరీక్ష సి) సోషియోగ్రామ్ డి) సిరామరకల పరీక్ష

**29. కాపీ కొట్టే విద్యార్థిని ఎందుకు కాపీ కొట్టావు అని అడిగితే నాతో పాటు అందరూ కొడుతున్నారు అని చెప్పడంలో ఉపయోగించిన రక్షకతంత్రం?**

ఎ) హేతుకీకరణం బి) ప్రక్షేపణం సి) స్వైర కల్పన డి) విస్థాపనం

**30. ఒక విద్యార్థి బడికి వెళ్తున్నప్పుడు వర్షం పడుతుంది. ఆ విద్యార్థిలో కలిగిన ఆటంకం?**

ఎ) శారీరక ఆటంకం బి) మానసిక ఆటంకం సి) భౌతిక ఆటంకం డి) పరిసరాల ఆటంకం

**జవాబులు**

1) బి 2) డి 3)డి 4) బి 5) బి 6) డి 7) సి 8) డి 9) సి 10) బి11) డి12) సి13) సి14) ఎ 15) సి16) సి17) డి18) బి19) సి20) బి21)ఎ 22) సి 23) బి 24) బి 25) సి 26) డి 27) సి 28) సి 29) బి 30) సి

## టెట్ – పేపర్ 1

# బోధనాభ్యసన అనుభవాలు

**1. 'గుర్రాన్ని తొట్టి వరకు తీసుకెళ్లవచ్చు. కాని దానిచేత నీళ్లు తాగించలేరు' అనే సామెత దేనిని తెలియజేస్తుంది?**

ఎ) విద్యార్థులకు అభ్యసనం సంతృప్తికరంగా ఉండాలి

బి) బోధించే విషయాలు విద్యార్థి అవసరాలకు అనుగుణంగా ఉన్నప్పుడే అభ్యసించడానికి సంసిద్ధుడవుతాడు

సి) విద్యార్థులకిచ్చే నియోజనాలు వారు సాధించగలిగేదిగా ఉండాలి

డి) విద్యార్థులకు విజయంతో కూడిన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

**2. నేను ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడానికి కారణం?**

ఎ) ఆహ్లాదంగా ఉంటుంది

బి) తోటి ఉపాధ్యాయుల సహాయంతో నా మేధస్సును పెంపొందించుకుంటాను

సి) విద్యార్థుల అవసరాలు తీర్చవచ్చు

డి) విరామం దొరుకుతుంది

**3. వీరిలో ఉత్తమ ఉపాధ్యాయుడు?**

ఎ) నైతిక విలువలు కలిగిఉన్న ఉపాధ్యాయుడు

బి) మంచి శరీర సౌష్టవం, నాయకత్వ లక్షణాలు కలవాడు

సి) విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసేవాడు

డి) సమయపాలన కలిగిన ఉపాధ్యాయుడు

**4. నీవు ఉపాధ్యాయునిగా విద్యార్థులకు పాఠాన్ని మరింతగా అవగాహన పెంపొందించడానికి**

ఎ) వారి శారీరక శిక్షణకు వ్యాయామం ఏర్పాటు చేస్తాను

బి) క్రమశిక్షణను పెంపొందిస్తాను

సి) కొత్త గ్రంథాలను చదువుతాను

డి) విద్యార్థులకు మరిన్ని ఉదాహరణలతో బోధిస్తాను.

**5. విద్యార్థులకు ఎక్కువగా ప్రయోజనం చేకూర్చే విధానం?**

ఎ) ఉపన్యాస బోధనా పద్ధతి

బి) కృత్యాధార బోధనా పద్ధతి

సి) చర్చా పద్ధతి

డి) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

**6. ఉపాధ్యాయుని బోధనను, పనితీరును నిర్ణయించేది?**

ఎ) ఉపాధ్యాయుని అర్హతలు

బి) విద్యార్థుల సామర్థ్యాలు

సి) వార్షిక పరీక్షల మార్కులు

డి) తరగతి గదిలో విద్యార్థి పొందిన గరిష్ట మార్కులు

7. **విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలంటే?**

ఎ) చార్ట్స్ ఉపయోగించి బోధించాలి

బి) భావ ప్రకటనకు తగిన అవకాశం, స్వేచ్ఛనివ్వాలి

సి) పరిమిత సిలబస్‌ను మాత్రమే బోధించాలి

డి) ఎక్కువగా హోంవర్క్ ఇవ్వాలి

8. **విద్యార్థుల్లో విలువలు పెంపొందించడానికి అవలంబించవలసినది?**

ఎ) ఉపాధ్యాయుడు స్వయంగా పాటించడం

బి) విలువలు కలిగిన వారి జీవిత చరిత్రలు వివరించడం

సి) విలువలు కలిగి ఉంటే కలిగే ప్రయోజనాలను తెలియజేయడం

డి) విలువలు గురించి తెలిపే వివిధ రకాల పుస్తకాలు చదవమని సూచించడం

9. **సాధారణంగా తరగతి గదిలో ఉపాధ్యాయుడికి ఎదురయ్యే సమస్య?**

ఎ) విద్యార్థుల క్రమశిక్షణ రాహిత్యం　　బి) బోధన సామాగ్రి లేకపోవడం

సి) విద్యార్థుల్లో అవధాన లోపం　　డి) తరగతి గదిలో సౌకర్యాల లేమి

10. **మన రాష్ట్రంలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథక ముఖ్య లక్ష్యం?**

ఎ) సార్వజనీన ప్రాథమిక విద్యను సాధించడం　　బి) స్త్రీలను ప్రోత్సహించడం

సి) స్వయం సహాయక బృందాలకు సహాయం చేయడం

డి) విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించడం

11. **మన రాష్ట్రంలో చదువుల పండగ కార్యక్రమం అమలు ద్వారా సాధించింది?**

ఎ) వయోజను నమోదులో పెరుగుదల　　బి) బడి పిల్లలందరికీ పౌష్టికాహారం సరఫరా

సి) బడి ఈడు పిల్లల నమోదులో పెరుగుదల　　డి) బడి పిల్లల ఉత్తీర్ణతలో పెరుగుదల

12. **బోధనలో అనుభవం ఉపాధ్యాయుడిని?**

ఎ) సమగ్రంగా అవగాహన చేసుకొనేట్లు చేస్తుంది　　బి) చురుకుగా ఉండేట్లు చేస్తుంది

సి) అస్తబ్ధతగా ఉండేట్టు చేస్తుంది　　డి) ఆశక్తుడిని చేస్తుంది

13. **పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుడు?**

ఎ) పరిచయాన్ని పెంచుకోవాలి　　బి) గంభీరంగా వ్యవహరించాలి

సి) అణుకువగా వ్యవహరించాలి　　డి) పరిచయం పెంచుకోకూడదు

14. **ఉపాధ్యాయుని అభిమానం చూరగొను విద్యార్థి?**

ఎ) వినయ విధేయతలు కలవాడు　　బి) నిశ్శబ్దంగా కూర్చునేవాడు

సి) ఓర్పు గల విద్యార్థి　　డి) ఆటల్లో ప్రావీణ్యం కలవాడు

**15. పాఠశాలలో తమ పిల్లలను చేర్పించిన తర్వాత?**

ఎ) తమకు స్వేచ్ఛ లభించిందనుకొనే తల్లిదండ్రులు ఉన్నారు

బి) కూడా పిల్లల బాధ్యతను వహించే తల్లిదండ్రులు పలువురు ఉన్నారు

సి) పిల్లల బాధ్యత అంతా పాఠశాలదే అనుకునే తల్లిదండ్రులు ఉన్నారు

డి) ''ఒక పని అయిపోయింది'' అనుకునే తల్లిదండ్రులు పలువురు ఉన్నారు

**16. ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ?**

ఎ) తమను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించమని కోరాలి

బి) తమ సహ ఉపాధ్యాయులు సంతృప్తిపడే విధంగా ప్రవర్తించాలి

సి) తమ ప్రధానోపాధ్యాయుడు సంతృప్తి చెందేట్లు చేయాలి

డి) తమ విద్యార్థులను సంతోషపరిచే ప్రయత్నం చేయాలి

**17. చదువులో తరచుగా విద్యార్థులు ఇతరుల సహాయం కోరడానికి కారణం?**

ఎ) ఉపాధ్యాయులు తగినన్ని మెళకువలు నేర్పకపోవడం

బి) ఉపాధ్యాయులు సరైన ప్రోత్సాహాన్ని ఇవ్వడం

సి) తల్లిదండ్రులు నివారించకపోవడం

డి) ఉపాధ్యాయులు నివారించకపోవడం

**18. పిన్న వయస్సులోనే పిల్లలను పాఠశాలలో చేర్చటం వల్ల?**

ఎ) వారు ఇంటిని మరచిపోతారు
బి) వారి ప్రగతి కొంత కుంటుపడుతుంది
సి) వారిలో భయభక్తులు పెరుగుతాయి
డి) వారు అధిక ప్రగతిని చూపుతారు

**19. తల్లిదండ్రులు తమ పిల్లల స్నేహితులను?**

ఎ) దరిదాపుల్లోకి రావద్దని చెప్పాలి
బి) ఇంటికి రానీయరాదు
సి) వాకిలి వెలుపలనే ఉంచాలి
డి) ఆహ్వానించి గుర్తించాలి

**20. నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల సంతానం మొదటిసారి పాఠశాలకు వస్తే ఉపాధ్యాయుడిగా మీరు వారిని ఎలా గుర్తించి బోధిస్తారు?**

ఎ) సాధారణ అభ్యాసకులుగా
బి) అసాధారణ అభ్యాసకులుగా
సి) మొదటితరం అభ్యాసకులుగా
డి) అందరితో సమానంగా

**21. ఉపాధ్యాయుడి ఆయుధాలు?**

ఎ) పాఠ్యపుస్తకం – బోధన నైపుణ్యం
బి) పాఠ్యపుస్తకం – బెత్తం
సి) పాఠ్యపుస్తకం – సుద్ద ముక్క
డి) పాఠ్యపుస్తకం – నోటిమాట

**22. తరగతిలో ప్రవేశించగానే ఉపాధ్యాయుడు చేయాల్సింది?**

ఎ) హాజరు పట్టీలో విద్యార్థుల హాజరు నమోదు చేయడం

బి) విద్యార్థులందరినీ మాట్లాడవద్దని హెచ్చరించడం

సి) విద్యార్థులందరినీ పాఠం చదవాలనడం

డి) ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను దండించడం

**23. మన దేశంలో పాఠశాల స్థాయి విద్యా ప్రణాళికల రూపకల్పనకు, పాఠ్యాంశాల తయారీకి ఏర్పాటైన జాతీయ స్థాయి సంస్థ?**

ఎ) కేంద్రీయ విద్యాలయాల సంస్థ (KVS)

బి) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE)

సి) జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (NCERT)

డి) జాతీయ విద్యా ప్రణాళిక, నిర్వహణ సంస్థ (NIEPA)

**24. ఉపాధ్యాయ విద్యనందిస్తున్న సంస్థలన్నింటినీ నియంత్రించే జాతీయ సంస్థ?**

ఎ) జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (NCTE)

బి) జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (NCERT)

సి) జాతీయ విద్యా ప్రణాళిక, నిర్వహణ సంస్థ (NIEPA)

డి) కేంద్రీయ విద్యాలయాల సంస్థ (KVS)

**25. ఉపాధ్యాయులు తాము పని చేస్తున్న పాఠశాలను?**

ఎ) తమకు ఉపాధి కల్పించిన సంస్థగా గుర్తించాలి

బి) తాము లేకుంటే పాఠశాలకు అస్థిత్వం లేదని చెప్పుకోవాలి

సి) తమ ద్వారానే గుర్తింపు వచ్చిందని భావించాలి

డి) తామే పాఠశాలగా భావించాలి

**26. NCTE అనే సంస్థ?**

ఎ) సాంకేతిక విద్యకు సంబంధించినది

బి) వైద్య విద్యకు సంబంధించినది

సి) ఉపాధ్యాయ విద్యకు సంబంధించినది

డి) పాఠశాల విద్యకు సంబంధించినది

**27. ఉపాధ్యాయుడుగా మీ విరామ సమయాన్ని?**

ఎ) కుటుంబంతో పిచ్చాపాటీ మాట్లాడుతూ గడుపుతాను

బి) పత్రికా పఠనానికే కేటాయిస్తాను

సి) సొంత వ్యాపారాలకు కేటాయిస్తాను

డి) బోధనకు సంబంధించిన ఇతర పుస్తకాల పఠనానికి కేటాయిస్తాను

**28. గ్రామీణ ప్రాంతాల్లో పలువురు విద్యార్థులు బడి మానేయడానికి కారణం?**

ఎ) పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా లేకపోవడం

బి) విద్యార్థులు పేదరికం వల్ల పనికి వెళ్లడం

సి) తల్లిదండ్రులకు పనిలో పిల్లలు సాయపడడం

డి) పనుల కాలంలో సెలవులు లేకపోవడం

**29. విద్యార్థుల్లో సభ్యతా సంస్కారాలు అలవడాలంటే?**

ఎ) తల్లిదండ్రులు ఆదర్శంగా ఉండాలి

బి) పాఠ్యాంశాల బోధనలో వాటిని రంగరించి బోధించాలి

సి) విద్యార్థులే స్వయంగా అలవరచుకొంటారు

డి) రాజకీయ నాయకులు ఆదర్శంగా ఉండాలి

**30. తరగతిలోని విద్యార్థులు ప్రగతి సాధించలేకపోవడానికి కారణం?**

ఎ) సరైన వసతులు లేకపోవడం

బి) సరైన ప్రోత్సాహం లేకపోవడం

సి) విద్యా ప్రణాళిక లోపం

డి) ఉపాధ్యాయుడి, ఉదాసీన వైఖరి

**31. మన 'జాతీయ జెండా' అనే పాఠాన్ని బోధించేటప్పుడు నలుగురు ఉపాధ్యాయులు వేరు వేరు విధానాలను అవలంభించారు. వాటిలో ఉత్తమమైనది?**

ఎ) పాఠాన్ని వివరించి చెప్పడం

బి) నల్లబల్లపై జాతీయ జెండా పటం గీచి వివరించడం

సి) ప్రతి విద్యార్థి చేత జాతీయ జెండా పటం గీయించి వారితో చర్చించడం

డి) పాఠ్యపుస్తకం నుంచి పాఠాన్ని చదివి వివరించడం

**జవాబులు**

1) బి 2) సి 3) బి 4) డి 5) బి 6) డి 7) ఎ 8) డి 9) బి 10) ఎ 11) సి 12) ఎ 13) ఎ 14) ఎ 15) డి 16) డి 17) ఎ 18) డి 19) డి 20) సి 21) ఎ 22) ఎ 23) సి 24) ఎ 25) ఎ 26) సి 27) డి 28) సి 29) బి 30) సి 31) సి

# ప్రత్యేక అవసరాలు ఉన్న అభ్యర్థులు

1. గిఫ్టెడ్ అనే పదాన్ని మొట్ట మొదట ఉపయోగించిన వారు
   ఎ) గాల్టన్ బి) హెబర్ సి) ఎబ్బింగ్ హౌస్ డి) రూసో
2. బుద్ధి మాంద్యుల బోధన లక్ష్యాలు
   ఎ) మానవ సంబంధాలను తెలుసుకోవడం బి) సొంత విషయాలను తెలుసుకోవడం
   సి) సంఘంలో తన స్థానాన్ని భద్రతను తెలుసుకోవడం డి) పైవన్నీ
3. ప్రత్యేక విద్య దేనికి తోడ్పడుతుంది.
   ఎ) మానసిక వికాసానికి బి) విజ్ఞానానికి సి) ఆత్మ స్థైర్యం పెంచడానికి డి) పైవన్నీ
4. ప్రత్యేక అవసరాలను ఉండే పిల్లలను వర్గీకరించింది
   ఎ) జాన్సన్ బి) కిర్కో సి) డన్ డి) థామస్
5. ముద్రణ రూపంలో ఉన్న భాషను చదవడంలో పూర్తి అశక్తత ఉండటం
   ఎ) అలెక్సియా బి) అగ్రాఫియా సి) ఆఫేసియా డి) డిస్‌ఫేసియా
6. రాజు అనే విద్యార్థి చదువులో వెనకబడ్డాడు, అతనిని సాధరణ విద్యార్థుల నుంచి ప్రత్యేక అవసరాలుగల విద్యార్థిగా వేరుపరచి బోధించడం
   ఎ) విలీన విద్య బి) సమగ్ర విద్య సి) సహిత విద్య డి) ప్రత్యేక విద్య
7. పాఠశాలలో స్వతంత్రంగా పనిచేయలేని విద్యార్థులు ఏ కోవకు చెందుతారు
   ఎ) మూఢులు బి) బాలనేరస్థులు సి) వెనుకబడిన విద్యార్థి డి) మంద బుద్ధులు
8. మంద బుద్ధులు సాధారణ విద్యార్థులతో కలిసి ఒకే తరగతిలో విద్య నేర్చుకోవడం
   ఎ) విలీన విద్య బి) సహిత విద్య సి) సమైక్య విద్య డి) సమగ్ర విద్య
9. బహుళ వైకల్యం భావన
   ఎ) ఎదైనా ఒక వైకల్యం ఎక్కువగా ఉండటం బి) వివిధ రంగాలలో వైకల్యం ఉండటం
   సి) ఒక వ్యక్తి ఒక రకం వైకల్యం కంటే ఎక్కువ వైకల్యాలు ఉండటం
   డి) ఒకే రకం వైకల్యం ఉన్న పిల్లలు ఎక్కువ మంది ఉండటం
10. సహజమైన, శక్తివంతమైన పునర్బలనాలు
    ఎ) సమిష్టి పునర్బలనాలు బి) గౌణ పునర్బలనాలు
    సి) సాంఘీక పునర్బలనాలు డి) ప్రాథమిక పునర్బలనాలు

11. ఎలక్ట్రానిక్ గోడ గడియారం చేసే శబ్ద పరిమాణం

ఎ) 250 డెసిబుల్స్ బి) '0' డెసిబుల్స్ సి) 50 డెసిబుల్స్ డి) 120 డెసిబుల్స్

12. టర్మన్ - 140 I .Q ఆ పైన ఉన్నవారిని ఏమని పేర్కొంటారు.

ఎ) సరాసరి ప్రజ్ఞ బి) ప్రతిభావంతులు సి) మందబుద్ధులు డి) అధిక ప్రజ్ఞ

13. ప్రతిభావంతులను ఏ పరీక్షల ద్వార గుర్తించవచ్చు

ఎ) అభిరుచి పరీక్షలు బి) వైఖరి పరీక్షలు

సి) మూర్తి మత్వ పరీక్షలు డి) సహజ సామర్థ్య పరీక్షలు

14. తీవ్ర బుద్ధి మాంద్యత గలవారి ప్రజ్ఞాలబ్ధి

ఎ) 20 – 50 బి) 1 – 20 సి) 25 – 35 డి) 50 – 70

15. "Educating the exceptional children " అనే పుస్తక రచయిత?

ఎ) గోవన్ బి) టెర్మన్ సి) స్టెర్న్ డి) కిర్క్

16. ఒక్కోసారి పిల్లలు ప్రజ్ఞావంతులైనా మెదడులోని కొన్ని భాగాలు సరిగా వికాసం చెందక చదవడం, రాయడం, భాషణ చేయటం మొదలైన నైపుణ్యాలలో వెనుకబడి ఉంటారు. అటువంటి లోపాన్ని ఏమంటారు

ఎ) డిస్లెక్సియా బి) అమ్నీషియా సి) న్యూరోసిస్ డి) సైకోసిస్

17. పఠన కౌశలాన్ని పరీక్షించేందుకు ఉపయోగించే పరీక్ష

ఎ) బెన్నెట్ సహజ సామర్థ్య పరీక్ష బి) స్కోనెల్ పఠన పరీక్ష

సి) ప్రజ్ఞా పరీక్ష డి) మూర్తి మత్వ పరీక్ష

18. దృష్టిలోపాలను గుర్తించడానికి నేత్రవైద్యుడు ఉపయోగించే పరీక్ష

ఎ) స్నెలెన్ టెస్ట్ బి) ఇషీహరా టెస్ట్ సి) న్యూమోగ్రాఫ్ డి) కైమోగ్రాఫ్

19. ఒక రకమైన రంగు (Pigment) లోపించడం అంటే

ఎ) ఆల్బినిజం బి) అల్టిమేటమ్ సి) వర్ణాంధత డి) ఏదీకాదు

20. వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించడానికి ఉపయోగించే పరీక్ష

ఎ) ఆడియో మెట్రిక్ పరీక్ష బి) స్నెలెన్ చార్ట్ సి) పాలిగ్రాఫ్ డి) ఆడియోగ్రాఫ్

21. వ్యక్తుల భౌతిక భేదాలే కాక మానసిక భేదాలనూ గుర్తించి వారి వైయక్తిక భేదాలకు అనుకూలంగా బోధనా వ్యవస్థ ఉండాలని రూసో ఏ గ్రంథంలో పేర్కొన్నాడు?

ఎ) ఎమిలీ బి) పర్వతలునియా సి) డి అనిమా డి) సైకాలజీ

22. వ్యక్తిగత విద్యా వ్యవస్థ విద్యార్థుల భేదాలను నిర్మాణాత్మకంగా పోషించడం వల్ల దేశం అభివృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నవారు?

ఎ) రూసో బి) ప్లేటో సి) జాన్ డ్యూయ్ డి) థార్న్‌డైక్

23. సాంఖ్యక శాస్త్ర పద్ధతులను ఉపయోగించి ప్రతిచర్యాకాలం, స్మృతి సంవేదనల పై అనేక పరీక్షలను రూపొందించింది

ఎ) గాల్టన్ బి) కాటిల్ సి) ఐసెంక్ డి) థార్న్‌డైక్

24. విద్యార్థుల్లో వైయుక్తిక భేదాలు ఏర్పడటానికి రెండు ముఖ్య కారకాలలో ఒకటి పరిసరాలు కాగా రెండవది?

ఎ) పాఠశాల బి) కుటుంబం సి) సమవయస్కులు డి) అనువంశికత

25. ఇండియాలో ప్రాచుర్యం పొందిన ప్రజ్ఞా పరీక్ష

ఎ) WISC బి) WAIS సి) RPM డి) Bhatia Intelligence Scale

26. అంగ వైకల్యం అనేది మూర్తి మత్వం పై ప్రభావం చూపి కుంటుపడేటట్లు చేస్తుంది అని చెప్పిన వారు

ఎ) కార్డ్‌వెల్ బి) క్రెమరర్ సి) ఫ్రీసీనా డి) మైయిర్స్

27. వినికిడి లోపం ఎక్కువ కలవారు

ఎ) 70 – 75 బి) 60 – 70 సి) 50 – 60 డి) 60 – 80

28. అంగవైకల్యం కలవారిలో ఏ రకమైన రక్షక తంత్రాన్ని గమనించవచ్చు

ఎ) పరిహారం బి) ప్రక్షేపణ సి) గమనం డి) ప్రతి గమనం

29. డిస్ లెక్సియా అనునది ఏ భాషా పదం

ఎ) ఫ్రెంచ్ బి) జర్మన్ సి) గ్రీక్ డి) లాటిన్

30. స్ట్రాబిస్ మస్ అనగా

ఎ) అంధత్వం బి) ఒక కన్నే ఉండటం సి) మెల్ల కన్ను డి) రేచీకటి

**జవాబులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) ఎ | 2) డి | 3) డి | 4) సి | 5) ఎ | 6) డి | 7) డి | 8) సి | 9) సి | 10) డి |
| 11) సి | 12) బి | 13) డి | 14) సి | 15) డి | 16) ఎ | 17) బి | 18) ఎ | 19) ఎ | 20) ఎ |
| 21) ఎ | 22) సి | 23) బి | 24) డి | 25) డి | 26) బి | 27) బి | 28) డి | 29) సి | 30) సి |

# NCF - 2005 విద్యాహక్కు చట్టం – 2009

1. రాజ్యాంగంలోని ఏ అధికరణం 6–14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రాథమిక విద్య అందించాలని నిర్దేశిస్తుంది?

   ఎ) 35వ అధికరణం బి) 25వ అధికరణం సి) 45వ అధికరణం డి) 15వ అధికరణం

2. RTE 2009 లో ఏ తరగతులకు ఉద్దేశించబడినది?

   ఎ) 1–6 తరగతులకు బి) 1–8 తరగతులకు

   సి) 5–8 తరగతులకు డి) 9–12 తరగతులకు

3. నల్లబల్ల ప్రక్రియ ఏ పాఠశాలలకు వర్తిస్తుంది?

   ఎ) ప్రత్యేక పాఠశాల బి) ప్రాథమిక పాఠశాల

   సి) మాధ్యమిక పాఠశాల డి) వృత్తి బోధన పాఠశాల

4. నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించాల్సింది?

   ఎ) తరగతి ఉపాధ్యాయుడు బి) ప్రతి ఉపాధ్యాయుడు

   సి) సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు డి) ప్రధానోపాధ్యాయుడు

5. విద్యార్థుల ప్రవర్తనలో వాంఛనీయమైన మార్పులను ఎలా పిలుస్తారు?

   ఎ) బోధన బి) ఉద్దేశం సి) లక్ష్యాలు డి) స్పష్టీకరణాలు

6. చిన్న తరగతుల్లో పఠనాసక్తిని పెంపొందింపజేసేది?

   ఎ) మ్యాపులు బి) రాత చిత్రాలు సి) వ్యంగ్య చిత్రాలు డి) హాస్యచిత్రాలు

7. బోధనలో అతిముఖ్యమైన అంశం?

   ఎ) విషయం బి) బోధనా సామాగ్రి

   సి) ఉపకరణముల ఉపయోగం డి) ఉపాధ్యాయుని – విద్యార్థి మధ్య సంబంధం

8. **RTE-2009 అంటే?**

   ఎ) Right to Education బి) Right Teacher Education

   సి) Role of Education డి) Right Teacher Evolution

9. **RTE-2009 ప్రధాన ఉద్దేశం?**

   ఎ) 6–11 సంవత్సరాల వారికి ఉచిత ప్రాథమిక విద్యనందించడం

   బి) 6–14 సంవత్సరాల వారికి ఉచిత ప్రాథమిక విద్యనందించడం

   సి) 6–13 సంవత్సరాల వారికి ఉచిత ప్రాథమిక విద్యనందించడం

   డి) 5–11 సంవత్సరాల వారికి ఉచిత ప్రాథమిక విద్యనందించడం

**10. విద్యా గొలుసులో ముఖ్య సంధానం?**

ఎ) ఉన్నత విద్య బి) సెకండరీ విద్య సి) పూర్వ ప్రాథమిక విద్య డి) ప్రాథమిక విద్య

**11. తరగతి గదిలో విద్యార్థుల ప్రతినిధిని నియమించడానికి ఉపయోగపడేది?**

ఎ) ప్రజ్ఞా పరీక్ష బి) సిరా మరక పరీక్ష సి) సోషియోగ్రామ్ డి) శారీరక పరీక్ష

**12. కింది వాటిలో దేనికి ఉపాధ్యాయుడు వనరుగా ఉంటాడు?**

ఎ) సమాచారం బి) సహజాతం సి) జ్ఞానం డి) ఉమ్మఖీకరణం

**13. ఉచిత నిర్భంద ప్రాథమిక విద్య ఏ సవరణ ప్రకారం ప్రాథమిక హక్కుగా మారింది?**

ఎ) 86వ బి) 87వ సి) 88వ డి) 89వ

**14. తరగతి గది ఒక?**

ఎ) నియమిత సమూహం బి) ఉపాధ్యాయ సమూహం

సి) విద్యార్థుల సమూహం డి) అవ్యవస్థీకృత సమూహం

**15. భారం లేని అభ్యసనాన్ని సూచించిన కమిటీ?**

ఎ) యశ్‌పాల్ కమిటీ బి) కొఠారి కమీషన్

సి) మొదలియార్ కమీషన్ డి) రాధాకృష్ణన్ కమీషన్

**16. విద్యా లక్ష్యాలను పరిక్షించే ప్రయోగశాలే పాఠశాల అని పేర్కొన్నది?**

ఎ) ప్లాటో బి) అరిస్టాటిల్ సి) జేమ్స్ డి) జాన్ డ్యుయి

**17. విద్యార్థుల్లో బృంద స్ఫూర్తి, సహకార ధోరణి పెంపొందించే పద్ధతి?**

ఎ) డాల్టన్ పద్ధతి బి) గారీ పద్ధతి సి) ప్రాజెక్ట్ పద్ధతి డి) అన్వేషణ పద్ధతి

**18. RTE Act 2009 ప్రకారం సరైన ప్రవచనం?**

ఎ) విద్యార్థులను శారీరకంగా, మానసికంగా విసిగించరాదు

బి) విద్యార్థులను వయస్సుకు తగిన తరగతిలో చేర్చాలి

సి) ఉపాధ్యాయుడు నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయడం

డి) పైవన్నీ

**19. బాలల విద్యాహక్కు చట్టం 2009 పరిధిలోనికి రాని రాష్ట్రం?**

ఎ) పంజాబ్ బి) ఉత్తరప్రదేశ్ సి) ఆంధ్రప్రదేశ్ డి) జమ్మూ కాశ్మీర్

**20. బహుళవైకల్యం అంటే?**

ఎ) శరత్ చలన వైకల్యం కలిగి ఉండడం బి) వేణు వినికిడి లోపం ఉండడం

సి) అరుణ్‌లో అభ్యసన వైకల్యం ఉండడం డి)అనిల్‌లో దృష్టిలోపంతో పాటు బుద్ధిమాంద్యం ఉండటం

**21. దిశా నిర్దేశం చేసేది, చర్యలను నిర్దేశించేది, అంతిమ గమ్యాన్ని చేరడానికి తోడ్పడేది?**

ఎ) పాఠశాల బి) విద్య సి) విద్యా ప్రణాళిక డి) పాఠ్య ప్రణాళిక

22. కరికులం అనే పదం ఏ భాషకు చెందినది?

ఎ) గ్రీకు బి) సంస్కృతం సి) పర్షియన్ డి) లాటిన్

23. కాంక్షస్థాయి అంటే?

ఎ) శక్తికి మించిన పనిని చేయించడం బి) శక్తికి తగిన పనిని చేయించడం

సి) తక్కువ పని చేయించడం డి) అనేక పనులు చేయించడం

24. విద్యను వృత్తిపరం చేయడాన్ని ఏ స్థాయిలో ప్రవేశపెడతారు?

ఎ) ప్రాథమిక బి) సాంకేతిక సి) ఉన్నత డి) మాధ్యమిక

25. ప్రజాస్వామ్య విలువలు దేనినుంచి పుడతాయి?

ఎ) ఆదర్శవాదం బి) ప్రకృతివాదం సి) వాస్తవిక వాదం డి) వ్యవహారిక సత్తా వాదం

26. సామాజిక సర్దుబాటు వల్ల ఏర్పడేది?

ఎ) మనుగడ బి) వైఖరులు సి) వైరుధ్యాలు డి) వ్యవస్థ

27. విద్యార్థులకు అభ్యసనం పై ప్రేరణ కలిగించడానికి ఉపాధ్యాయునిగా అతిముఖ్య అంశం?

ఎ) అవధానం బి) పునర్బలనం సి) అభిరుచి డి) సృజనాత్మకత

28. ''త్రిధ్రువ విద్యా ప్రక్రియ'' కిందివాటిలో ఒకటి కలిగి ఉంటుంది?

ఎ) కుటుంబం బి) సమాజం సి) విద్యనభ్యసించేవారు డి) విద్యనొసగు వారు

29. అభ్యసనంలో కంఠతా పెట్టే పద్ధతులను తొలగించడం ముఖ్యమని సూచించేది?

ఎ) NFC-2005 బి) NCERT సి) RTE-2009 డి) SCERT

30. బోధనా సోపానాలను రూపొందించిన వారు?

ఎ) వాష్‌బర్న్ బి) కొమెనియస్ సి) హెర్బర్ట్ స్పెన్సర్ డి) జాన్‌డ్యూయి

**జవాబులు**

1) సి 2) బి 3) బి 4) బి 5) సి 6) డి 7) డి 8) ఎ 9) బి 10) బి11) సి12) డి13) ఎ14) ఎ 15) ఎ16)డి17) సి 18) డి19) డి20) డి21)డి 22)డి 23) బి 24) సి 25) బి 26) బి 27) సి 28) ఎ 29) ఎ 30) సి